# హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు -01 (ప్రజాజ్యోతి) హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్ తుకారాంజీ గారికి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి.పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె శనివారం స్వాగతం పలికారు.జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ


ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

ఆదివారం 2, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10








# విధుల్లోకి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్




- ప్రజాజ్యోతి" వార్త కథనానికి స్పందన
- పరిపాలనా సమస్యలకు చెక్..
- ఉద్యోగులు, ప్రజల్లో ఊరట

కరీంనగర్ క్రైం, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్ లేకపోవడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం తో నెలకొన్న పరిపాలనా గందరగోళంపై జూలై 30న ప్రజాజ్యోతి ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా రిజిస్ట్రార్ సెలవులో ఉండటంతో నిలిచిపోయిన పరిపాలనా వ్యవహారాలు, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, ఉద్యోగుల జీతాల బిల్లులు, స్టాంప్ పేపర్ల సరఫరా, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కథనంలో ప్రస్తావించగా వెంటనే అధికారులు చర్యలు చేపట్టింది. దీంతో కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ జి. స్థితప్రజ్ఞ శనివారం విధుల్లోకి చేరారు. దీంతో కొద్ది రోజులుగా నెలకొన్న

## వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి





## ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ల హేతబద్దీకరణ

- ఎస్ఐఆర్ గడువు ఈ నెల 10 వరకు పొడిగింపు
- ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి

ప్రజలకు మరింత చేరువగా పోలీస్ విధులు ఉండాలి.

మత్తు పదార్థాలు, సైబర్ నేరాల నివారణకు గ్రామీణ యువతలో చైతన్యం పెంపొందించాలి.

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..



# తల్లిపాల వారోత్సవాలు

## – తల్లిపాలు బిడ్డకు అమూల్యమైన వరం



**గంభీరావుపేట ఆగస్టు 1 (ప్రజా జ్యోతి);** ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ఒకటవ తేదీ నుండి 7వ తేదీ వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శనివారం గంభీరావుపేట మండలంలోని గోరంటాల, గజ సింగవరం గ్రామపంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ విమలా శంకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తల్లులను ఉద్దేశించి ఇప్పటి బాలురే రేపటి భావి పౌరులు కావున అధికారులు చెప్పిన సూచనలు పాటించి బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు, 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కళావతి తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లిపాల వలన కలిగే లాభాలు తల్లిపాలు ఇవ్వకుండా పోత పాలు పట్టడం వలన కలిగే నష్టాల గురించి తల్లుల ఉద్దేశించి చెప్పడం జరిగింది బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టాలని పాలు త్రాగడం వలన రాబోయే రోజుల్లో ఎలాంటి వ్యాధి బారిన పడకుండా కాపాడుతుందని బిడ్డ పుట్టిన వెంటనే పాలు పట్టడం వలన ప్రేగులలో పేరుకుపోయిన మకిలి బయటకు వస్తుందని అలాగే ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టాలని ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటుగా అనుబంధ పోషక ఆహారం అందించాలని చెప్పడం జరిగింది తల్లిపాలు తాగడం వలన తల్లీబిడ్డల మధ్య అనుబంధం పెరుగుతుందని బిడ్డ యొక్క మేదో శక్తి చురుకుగా ఉంటుందని తల్లికి రొమ్ము క్యాన్సర్ గాని గర్భాశయ క్యాన్స్ ర్ లాంటివి రాకుండా ఉంటాయని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ జి. కళావతి ఏఎన్ఎంలు రాణి, ప్రవీణ, ,అంగన్వాడీ టీచర్స్ మంగమ్మ, సిద్దేశ్వరి ఆశాలు సుమలత, జ్యోతి మరియు తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాల దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 7

### – ప్రిన్సిపల్ వి.జయలక్ష్మి



**గంభీరావుపేట ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)**గంభీరావు పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారంతెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ మొదటి సంవత్సరం బిఏ. బీకాం, బీఎస్సీ కోర్సులలో 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రకటనను అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు విడుదల చేశారు. డిగ్రీలో కొత్తగా అడ్మిషన్ పొందాలనుకునే విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రభుత్వ రంగంలోనూ ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగాలుచేస్తున్నటువంటి వ్యక్తులు కూడా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ చదవడానికి మంచి అవకాశంగా భావించి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణతతో పాటు , ఓపెన్ ఇంటర్, ఐటిఐ, ఒకేషనల్ కోర్సులు మరియు 10 ం 2 కోర్సులు ఉత్తీర్ణమైన వాళ్ళు డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందడానికి అర్హులు. డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి ఆన్లైన్లో అప్లై చేసి దరఖాస్తు తో పాటు ఇంటర్మీడియట్ పాసైన సర్టిఫికెట్ మరియు పదవ తరగతి సర్టిఫికెట్లు, అదేవిధంగా కులము, ఆధార్ కార్డు ధృవ పత్రములను ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావు పేట అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో(ఎల్ ఎస్ సి – 230)దరఖాస్తులు సమర్పించవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మరియు సమన్వయకర్త వి.వాణి తెలిపారు.

# నేరాల నియాత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి

### ప్రజలకు మరింత చేరువగా పోలీస్ విధులు ఉండాలి. మత్తు పదార్థాలు, సైబర్ నేరాల నివారణకు గ్రామీణ యువతలో చైతన్యం పెంపొందించాలి. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..



**వేములవాడ,ఆగస్టు,01:ప్రజాజ్యోతి.** శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు. కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విపివోలు గ్రామాల్లో పర్యటిస్తూ ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం చేరేలా సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు , సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం, సిబ్బంది పాల్గొన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తికి స్వాగతం



**రాజన్నసిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు–01 (ప్రజాజ్యోతి)** హైకోర్టు న్యాయమూర్తి, రాజన్న సిరిసిల్ల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్ తుకారాంజీ గారికి జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి. పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె శనివారం స్వాగతం పలికారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి. లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి. మేఘన, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి చారి, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి పూర్ణిమ

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 01( ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించినందుకు గాను జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపికి అలాగే రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్ప రెడ్డి కి రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అరపూర్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డ మరియు మండల అధ్యక్షులు రేపాక రామ చంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా దాసరి పూర్ణిమ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పదవి నాకు ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ మహిళలపై జరిగే అన్యాయాలపై అలాగే ప్రజా సమస్యలపై పోరాడుతనని తెలిపారు



# వనమహోత్సవంలో 1,050 మొక్కల పంపిణీ

..గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా కార్యక్రమం




పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 1 ప్రజా జ్యోతి: పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో శనివారం వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సుమారు 1,050 మొక్కలను పంపిణీ చేశారు. గులాబీ, మందార, గన్నేరు, జామ, సపోటా, అంజీర్, మల్బరీ, ఉసిరి, సీతాఫలం తదితర పూలు, పండ్ల, ఔషధ మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వనమహోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెంపొందించడం తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంచడమే కాకుండా, వాటి ద్వారా లభించే పూలు, పండ్లను వినియోగిస్తున్నారని, తల్లిదండ్రుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీదేవి మాట్లాడుతూ, పిల్లలను ప్రకృతితో మమేకం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం మొక్కలు నాటేందుకు అనువైన సమయమని, ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తాము అందుకున్న మొక్కలను నాటి వాటిని బాధ్యతగా సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. "పచ్చని చెట్లు... ప్రగతికి మెట్లు" అనే నినాదంతో నిర్వహించిన ఈ వనమహోత్సవం కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది.

### గొల్లపల్లి మండల కేంద్రంలో రూ.74 లక్షలతో విద్యుత్ తీగల షిఫ్టింగ్ పనులకు శ్రీకారం: లిలిమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి ఆగష్టు 1 ప్రజాజ్యోతి గొల్లపల్లి మండల కేంద్రంలో 11 కేవీ, 33 కేవీ విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలిసి పనులను ప్రారంభించి, వాటి వివరాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గొల్లపల్లి మండల కేంద్రంలో విద్యుత్ సౌకర్యాల మెరుగుదల కోసం సుమారు రూ. 74 లక్షలతో విద్యుత్ తీగల సిఫ్టింగ్ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చెర్మెన్ భీమా సంతోష్ ఎం ఆర్ ఓ మాజీద్ ఎంపీడీఓ రావేందరావు సర్పంచులు నల్ల నీరజ ఎం రాంరెడ్డి రాజేశ్వర్ అరవింద్ గౌడ్ ఎం స్వామి బుర్ర బుమన్న గౌడ్ ఆకుల సుమన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముస్కు నిశాంత్ రెడ్డి గొల్లపెల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపెల్లి గంగన్న ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్ ఉప సర్పంచ్ గురుజెలా బుచ్చి రెడ్డి ప్రజా ప్రతినిధులు విద్యుత్ శాఖ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విధుల్లోకి కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్

– ప్రజాజ్యోతి" వార్త కథనానికి స్పందన

–పరిపాలనా సమస్యలకు చెక్..

ఉద్యోగులు, ప్రజల్లో ఊరట




కరీంనగర్ క్రైం, ఆగస్టు1 (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్ లేకపోవడం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో నెలకొన్న పరిపాలనా గందరగోళంపై జూలై 30న ప్రజాజ్యోతి ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా రిజిస్ట్రార్ సెలవులో ఉండటంతో నిలిచిపోయిన పరిపాలనా వ్యవహారాలు, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లు, ఉద్యోగుల జీతాల బిల్లులు, స్టాంప్ పేపర్ల సరఫరా, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కథనంలో ప్రస్తావించగా వెంటనే అధికారులు చర్యలు చేపట్టింది. దీంతో కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ జి. స్థితప్రజ్ఞ శనివారం విధుల్లోకి చేరారు. దీంతో కొద్ది రోజులుగా నెలకొన్న పరిపాలనా ప్రతిష్టంభనకు తెరపడనుంది. ఇకపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల పరిష్కారం, పరిపాలనా అనుమతులు, జీతాల బిల్లులు, స్టాంప్ పేపర్ల సరఫరా తదితర పనులు వేగవంతం కానున్నాయి. ప్రజాజ్యోతి కథనం నేపథ్యంలో అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టడంపై ఉద్యోగులు, ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఇలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా శాశ్వత ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఈ పరిణామంతో గత కొద్దిరోజులుగా ఎదురవుతున్న అనిశ్చితికి తెరపడినట్టయింది.







# రాజ్యాంగ విలువలు విద్యార్థుల జీవితానికి మార్గదర్శకం

–న్యాయ అవగాహన సదస్సులో ––జడ్జి మట్ట సరిత



ధర్మారం, ఆగస్టు1 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నందిమేడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కం జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, రాజ్యాంగ విలువలు, ప్రాథమిక విధులను తెలుసుకొని వాటిని జీవితంలో ఆచరించాలని సూచించారు. బాలల హక్కులు, బాలల సంరక్షణకు సంబంధించిన చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పోక్సో (ూజూూ) చట్టంపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలని తెలిపారు. ప్రస్తుతం యువతలో మాదకద్రవ్యాల వినియోగం సమాజానికి తీవ్రమైన ముప్పుగా మారుతోందని పేర్కొంటూ, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్లు, ఓటీపీలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత న్యాయ సహాయ (లీగల్ ఎయిడ్) సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరికీ న్యాయం అందేలా న్యాయ సేవా సంస్థలు పనిచేస్తున్నాయని వివరించా రు. చట్టాలపై అవగాహనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు అలవరచుకొని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం ధర్మారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందిమేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆకారి రాజేశం, ట్రెజరర్ నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమారపు సంపత్, న్యాయవాదులు రావుల రజిత, బల్ల సరిత, సీనియర్ న్యాయవాది అల్క వినోద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. వసంత, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ స్టేషన్ల హేతబద్దీకరణ

– ఎస్ఐఆర్ గడువు ఈ నెల 10 వరకు పొడిగింపు
–ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ
–జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
–రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధిఆగష్టు -01 (ప్రజా జ్యోతి)** ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల హేతబద్దీకరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పోలింగ్ స్టేషన్ల హేతబద్దీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్, ఓటర్ల నమోదు, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ తదితర అంశాలపై కలెక్టర్ సమగ్రంగా వివరించారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల పరిధిలో మొత్తం 549 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఇందులో వేములవాడ నియోజకవర్గంలో 262, సిరిసిల్ల నియోజకవర్గంలో 287 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ స్టేషన్లు లేవని తెలిపారు. ఎస్ఐఆర్ గడువును ఆగష్టు 10వ తేదీ వరకు ఎన్నికల సంఘం పొడిగించిందని, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, ఇప్పటికే జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ 87.42 శాతం పూర్తయిందని వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆగస్టు 17న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ జరుగుతుందని, అదే రోజు నుంచి సెప్టెంబర్ 16వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు కలెక్టర్ వివరించారు. క్లెయిమ్స్, అభ్యంతరాలపై నోటీసుల జారీ, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందని, అనంతరం అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదై ఉండరాదని జిల్లా కలెక్టర్ తెలిపారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారు ఫారం-6 ద్వారా, అదే నియోజకవర్గం లేదా ఇతర నియోజకవర్గానికి ఓటును బదిలీ (షిఫ్టింగ్) చేసుకోవాలనుకునే వారు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆగస్టు 17వ తేదీ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ నుండి సెప్టెంబర్ 16వ తేదీ వరకు ఈ దరఖాస్తులను సమర్పించవచ్చని అన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకారం అందించాలని అన్నారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ లు శ్రీధర్ బాబు, కె.ఎస్.బి.కుమారి, పర్యవేక్షకులు ప్రవీణ్, ఎలక్షన్ విభాగం నాయబ్ తహసీల్దార్ రెహమాన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి



### – అడిషనల్ కలెక్టర్ జల్ద అరుణశ్రీ

**పెద్దపల్లి, ఆగస్టు 1 ప్రజా జ్యోతి;** : జిల్లా ప్రజలను వాహక జనిత, వైరల్ హెపటైటిస్, క్షయ వ్యాధుల నుంచి రక్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీమతి జల్ద అరుణశ్రీ ఐఏఎస్ అన్నారు. శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జాతీయ వాహక జనిత వ్యాధుల నియంత్రణ, జాతీయ వైరల్ హెపటైటిస్ నియంత్రణ, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమాలపై నిర్వహించిన సమన్వయ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల్లో వ్యాధుల నివారణపై విస్తృత అవగాహన కల్పిస్తే అంటువ్యాధుల వ్యాప్తిని సమర్థంగా అరికట్టవచ్చని తెలిపారు. ఇందుకోసం వైద్య ఆరోగ్యశాఖతో పాటు డీఆర్డీఏ, ఐకేపీ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ, మున్సిపాలిటీలు, జిల్లా ప్రజా సంబంధాల శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఐసీడీఎస్, సామాజిక సంక్షేమ, విద్యాశాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర మాట్లాడుతూ, అన్ని శాఖలు తమ విధులతో పాటు వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. త్వరలో అన్ని శాఖల ఉద్యోగులకు హెపటైటిస్--బి టీకాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికున్‌గున్యా, హెపటైటిస్--బి వంటి వ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని కోరారు.

## మానవత్వం చాటుకున్న గోనెల సమ్మన్న ముదిరాజ్



**వీణవంక, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజ్ దొరికిన సెల్‌ఫోన్‌ను యజమానికి అప్పగించి తన నిజాయితీ, మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. జూలై 31న పెద్దపల్లి జిల్లా గురాంపల్లిలో విద్యుత్ శాఖ ఉద్యోగి పాలితపు గట్టయ్య అంత్యక్రియలకు హాజరై తిరుగు ప్రయాణంలో ఉన్న సమ్మన్న ముదిరాజ్‌కు రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం గూడెం బస్టాండ్ సమీపంలో ఒక సెల్‌ఫోన్ దొరికింది. వెంటనే ఆ ఫోన్ యజమానిని గుర్తించే ప్రయత్నంలో భాగంగా సోషల్ మీడియా ద్వారా సమాచారం ప్రచారం చేశారు. ఈ సమాచారం చూసిన హుజూరాబాద్‌కు చెందిన విల్సన్, సమ్మన్నను సంప్రదించి, తాను పెద్దపల్లి వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్లు తెలిపాడు. దీంతో ఆగస్టు 1న ఉదయం మల్లారెడ్డిపల్లి గ్రామానికి రావాలని సమ్మన్న సూచించారు. శనివారం ఉదయం గ్రామానికి చేరుకున్న విల్సన్ తన వివరాలను తెలియజేయగా, గ్రామస్తుల సమక్షంలో గోనెల సమ్మన్న సెల్‌ఫోన్‌ను ఆయనకు అప్పగించారు. తన పోయిన ఫోన్ తిరిగి దక్కడం పట్ల విల్సన్ ఆనందం వ్యక్తం చేస్తూ సమ్మన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గోనెల సమ్మన్న ముదిరాజ్ నిజాయితీని, మానవత్వాన్ని కొనియాడుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో గోనెల సమ్మన్న ముదిరాజ్, గుమ్మడి సంపత్, రాయణవేణి చంద్రయ్య, బాధితుడు విల్సన్, ముద్దసాని శంకరయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేతన శ్రేణి కోసం ఉపాధి హామీ ఉద్యోగుల పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన

..పెద్దపల్లి జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన ప్రారంభం



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 1 ప్రజా జ్యోతి:** ఉపాధి హామీ పథకం పరిధిలోని + ఉద్యోగులకు వేతన శ్రేణి (పే స్కేల్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు శనివారం నుంచి ఉద్యోగులు పెన్‌డౌన్, షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి కార్యక్రమా ల అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ఇప్పటికీ వారికి తగిన వేతన శ్రేణి కల్పించకపోవడం వల్ల ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిశీలించి వేతన శ్రేణిని మంజూరు చేయాలని కోరారు .ప్రభుత్వం సమస్యను పరిష్కరించే వరకు శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తామని పెద్దపల్లి జిల్లా జేఏసీ చైర్మన్ బొంగాని వెంకటేష్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ప్రోగ్రామ్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షుడు సదానందం, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ల సంఘం అధ్యక్షుడు అయూబ్, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షురాలు తోడుపునూరి సు జాతతో పాటు జిల్లా స్థాయిలోని అన్ని విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల అభివృద్ధికి రూ.12 కోట్లు

**-ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య**

**-ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు**

**- విప్ చింతకుంట విజయరమణరావు**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నామని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు పెద్దపల్లి పట్టణం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 12 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు. శనివారం పెద్దపల్లి మండలం రంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో రూ. 26 లక్షలు, పెద్దపల్లి పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో రూ. 20 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అంతకుముందు తుర్కల మద్దికుంట గ్రామంలో పెద్దపల్లి-- చొప్పదండి మధ్య నూతన అదనపు ఆర్టీసీ బస్సును ప్రారంభించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట ్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన ప్రభుత్వ విద్యాస ంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంతో పాటు టిఫిన్ కూడా అందిస్తున్నామని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మాల్లో విద్యాశాఖ, వైద్యశాఖ, ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**– తల్లిపాలు బిడ్డకు ఎంతో అమూల్యము**



**కోనరావుపేట,ఆగస్టు.1(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ జిన్న అనూష, ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా:చిరంజీవి, ఎఎన్ఎం కవిత, జిపిఓ కనకయ్య,అంగన్వాడి టీచర్ ఎనగంటి దేవేంద్ర, ఆశా వర్కర్ కనకలక్ష్మి, పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహిస్తే ఆణిముత్యాలలా ఎదుగుతారు

**-పరికిపండ్ల నరహరి, జాయింట్ సెక్రెటరీ**

**కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ**



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 1 ప్రజా జ్యోతి;** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తే వారు భవిష్యత్తులో ఆణిముత్యాలుగా ఎదుగుతారని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ (రూరల్ డెవలప్మెంట్), ల్యాండ్ అండ్ రిసోర్సెస్ సంయుక్త కార్యదర్శి ఐఏఎస్ పరికిపండ్ల నరహరి పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడ అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి అభిప్రాయాలు, సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును ప్రత్యక్షంగా పరిశీలించేందుకు విద్యార్థులతో కలిసి భోజనం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికను పెంచడంలో నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, వారికి అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే సమాజానికి ఆదర్శంగా నిలిచే ఆణిముత్యాలుగా ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణ తనకు సంతృప్తినిచ్చిందని వెల్లడించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసే సమయంలో వారి సమస్యలతో పాటు పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై ఆరా తీసినట్లు తెలిపారు. అలాగే మధ్యాహ్న భోజన నిర్వహణలో ఎదురవుతున్న కొన్ని సమస్యలను ఉపాధ్యాయులు, నిర్వాహకులు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఆ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి కూడా నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని నరహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల ముండయ్య, దేవస్థానం డైరెక్టర్లు, కూనారం పీహెచ్‌సీఐ డాక్టర్ భావన, మంగపేట సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు దాముక అచ్యుతు, గుర్రం శ్రీను, మంద రాజేందర్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# నకిలీ డిగ్రీతో ప్రభుత్వ ఉద్యోగం.. జూనియర్ అసిస్టెంట్ అరెస్ట్

**– భార్య డిగ్రీ మెమోలో వివరాలు మార్చి నకిలీ సర్టిఫికేట్ తయారీ**




**కరీంనగర్ క్రైం, ఆగస్టు1 (ప్రజాజ్యోతి):** నకిలీ డిగ్రీ మెమోను ఉపయోగించి ప్రభుత్వంలో ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని పొందిన వ్యక్తిని కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. నిందితుడు జగిత్యాల జిల్లా కొడిమ్యాల్ మండలం తిప్పయ్యపల్లి గ్రామానికి చెందిన నలిగేటి తిరుపతిగా పోలీసులు గుర్తించారు. కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బి. కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి గతంలో గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ వీఆర్ఏ పనిచేశాడు. ప్రస్తుతం జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుండగా గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయానికి అటాచ్‌మెంట్‌పై పనిచేస్తున్నాడు. విచారణలో తిరుపతి తాను డిగ్రీ పూర్తి చేయకపోయినా, ప్రభుత్వంలో ఉన్నత ఉద్యోగం పొందాలనే ఉద్దేశంతో తన భార్యకు చెందిన డిగ్రీ లాంగ్ మెమోను ఆధారంగా తీసుకుని, అందులో తన పేరు,తండ్రి పేరు,రోల్ నంబర్ తదితర వివరాలను మార్చి నకిలీ కలర్ జిరాక్స్ డిగ్రీ మెమోను తయారు చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. ప్రభుత్వం వీఆర్ఏ,వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాల కేటాయింపు చేపట్టిన సమయంలో, అప్పటికే వీఆర్ఏగా ఉన్న తిరుపతి ఆ నకిలీ డిగ్రీ మెమోను సమర్పించి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడి వద్ద నుంచి నకిలీ డిగ్రీ మెమోతో పాటు దానిని తయారు చేసేందుకు ఆధారంగా ఉపయోగించిన అతని భార్య డిగ్రీ మెమో జిరాక్స్ ప్రతులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేదా ఇతర ప్రయోజనాల కోసం నకిలీ విద్యార్హత ధ్రువపత్రాలు,నకిలీ సర్టిఫికెట్లు, తప్పుడు పత్రాలు ఉపయోగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**– తల్లిపాలు బిడ్డకు ఎంతో అమూల్యము**



**కోనరావుపేట,ఆగస్టు.1(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ఇట్టి కార్యక్రమానికి సర్పంచ్ జిన్న అనూష, ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ఆరు నెలలపాటు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని రోగనిరోధక శక్తిని పెంచడంలో కిలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా:చిరంజీవి, ఎఎన్ఎం కవిత, జిపిఓ కనకయ్య,అంగన్వాడి టీచర్ ఎనగంటి దేవేంద్ర, ఆశా వర్కర్ కనకలక్ష్మి, పాల్గొన్నారు.

# జిల్లాలో సీజన్‌కు 21% అధిక వర్షపాతం

- 544.6 మి.మీ వర్షం నమోదు
- 8 మండలాల్లో మిగులు వర్షాలు
- శనివారం మాత్రం సగటు వర్షపాతం 3.2 మి.మీ మాత్రమే

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుత వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటివరకు 544.6 మిల్లీమీటర్ల వం-షపాతం నమోదైంది. సాధారణంగా ఈ సమయానికి నమోదుకావాల్సిన 449.9 మిల్లీమీటర్లతో పోలిస్తే 21 శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాలో ఒక మండలం 'అధిక మిగులు' (ఝుతీస్త్రవ జుఇఎవం), ఏడు మండలాలు 'మిగులు' (జుఇఎవం), ఆరు మండలాలు 'సాధారణ' (బీశీతీఝ్రీ) వర్షపాతం విభాగంలో ఉన్నాయి. జిల్లాలోని ఏ మండలం కూడా లోటు లేదా తీవ్ర లోటు వర్షపాతం విభాగంలో లేకపోవడం గమనార్హం. అయితే శనివారం జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టాయి. జిల్లా సగటున 3.2 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదుకాగా, సాధారణంగా కురవాల్సిన 6.4 మిల్లీమీటర్లతో పోలిస్తే 50 శాతం తక్కువ వర్షం కురిసింది. మండలాల వారీగా పరిశీలిస్తే ముత్తారం



(మంథని) మండలంలో అత్యధికంగా 9.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఎలిగేడులో 6.1 మి.మీ, జూలపల్లిలో 5.9 మి.మీ, పాలకుర్తిలో 5.2 మి.మీ, ధర్మారంలో 3.6 మి.మీ వర్షం కురిసింది. మరోవైపు ఓదెలలో 0.4 మి.మీ, కమాన్‌పూర్లో 0.6 మి.మీ, అంతర్గాంలో 0.7 మి.మీ, రామగుండంలో 0.9 మి.మీ మాత్రమే వం-షపాతం నమోదైంది. మొత్తం మీద ఈరోజు వర్షాలు స్వల్పంగా నమోదైనప్పటికీ, సీజన్‌లో జిల్లాలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవడంతో ఖరీఫ్ సాగు, జలాశయాలకు నీటి చేరికకు అనుకూల పరిస్థితులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.

# బొగ్గు ఉత్పత్తి తగ్గినా.. ఓబీ వెలికితీతలో ఆర్జీ-3 రికార్డు..

- భారీ వర్షాల మధ్య మెరుగైన పనితీరు..
- ఏఎల్పీ గనిలో 103 శాతం ఉత్పత్తి
- జూలై నెల ఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎంలు సుంకర మధుసూదన్, కొలిపాక నాగేశ్వరరావు..




**రామగిరి, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** గతేడాది జూలైతో పోలిస్తే సింగరేణి రామగుండం-3 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి తగ్గినప్పటికీ, ఓవర్‌బర్డెన్ రిమూవల్ (ఓబీఆర్) గణనీయమైన వృద్ధి నమోదైంది. శనివారం సెంటినరీ కాలనీలోని ఆర్జీ-3 జనరల్ మేనేజర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆర్జీ-3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఏఎల్పీ జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు జూలై నెల ఉత్పత్తి గణాంకాలను వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, జూలై-2026లో ఆర్జీ-3 ఏరియాలో 2.30 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి 1.95 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 85 శాతం లక్ష్యసాధన నమోదైంది. గతేడాది ఇదే నెలలో 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి 3.22 లక్షల టన్నులు ఉత్పత్తి కాగా, ఈ ఏడాది ఉత్పత్తి పరిమాణం 1.27 లక్షల టన్నులు తగ్గింది. అయితే నెలవారీ లక్ష్యం తగ్గిన కారణంగా లక్ష్య సాధన శాతం 73 నుంచి 85 శాతానికి పెరిగింది. ఓసీ-1 గనిలో జూలై నెలలో 394 శాతం లక్ష్యసాధన నమోదు కావడం విశేషం. 0.30 లక్షల టన్నుల లక్ష్యానికి 1.18 లక్షల టన్నులు ఉత్పత్తి చేసింది. మరోవైపు ఓసీ-2లో 2 లక్షల టన్నుల లక్ష్యానికి కేవలం 0.76 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి కావడంతో 38 శాతానికే పరిమితమైంది. బొగ్గు ఉత్పత్తి తగ్గినప్పటికీ, ఓబీఆర్ పనుల్లో ఆర్జీ-3 ఏరియా గతేడాదితో పోలిస్తే గణనీయమైన పురోగతి సాధించింది. కంపెనీ షవెల్స్ ద్వారా ఓబీఆర్ తొలగింపు 7.79 లక్షల క్యూబిక్ మీటర్ల నుంచి 8.26 లక్షల క్యూబిక్ మీటర్లకు పెరిగి, లక్ష్య సాధన 82 శాతం నుంచి 103 శాతానికి చేరుకుంది. ఆఫ్‌లోడింగ్ ద్వారా నిర్వహించిన ఓబీఆర్ కూడా 4.09 లక్షల క్యూబిక్ మీటర్ల నుంచి 12.80 లక్షల క్యూబిక్ మీటర్లకు పెరగడం విశేషం. దీంతో మొత్తం ఓబీఆర్ 11.88 లక్షల క్యూబిక్ మీటర్ల నుంచి 21.06 లక్షల క్యూబిక్ మీటర్లకు చేరింది. భూగర్భ గని ఏఎల్పీ కూడా ఈ ఏడాది మెరుగైన పనితీరును కనబరిచింది. గతేడాది జూలైలో 13,016 టన్నుల ఉత్పత్తి నమోదుకాగా, ఈ ఏడాది 15,777 టన్నులు ఉత్పత్తి చేసి 103 శాతం లక్ష్యసాధన నమోదు చేసింది. జూలై నెలలో కురిసిన భారీ వర్షాల మధ్య కూడా ఉత్పత్తి, ఓబీఆర్ పనులను కార్మికులు అధికారుల సమిష్టి కృషితో సమర్థంగా నిర్వహించగలిగామని, రానున్న నెలల్లో ఉత్పత్తిని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని జీఎంలు తెలిపారు.

# ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధురాలు బావిలో పడి మృతి

**వీణవంక, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మేకల లచ్చవ్వ (80) శుక్రవారం రాత్రి ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలో పడి మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, లచ్చవ్వ కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటి నుంచి బయటకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. అనారోగ్యం కారణంగా తరచూ మానసికంగా కూడా ఆందోళన చెందుతూ ఉండేవారని కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం రాత్రి ఆమె ఇంటి నుంచి బయటకు వెళ్లగా, శనివారం ఉదయం ఇంట్లో కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చుట్టుపక్కల వెతికారు. ఇంటి సమీపంలోని వ్యవసాయ బావిలో పరిశీలించగా లచ్చవ్వ మృతదేహం కనిపించింది. మృతురాలికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గ్రామంలో అందరితో కలుపుగోలుగా ఉంటూ, సౌమ్య స్వభావంతో మంచి పేరు సంపాదించుకున్న లచ్చవ్వ మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## అంబేద్కర్ స్టేడియంలో 'బిల్డ్ ఎక్స్‌పో' 6వ ఎడిషన్‌ను ఘనంగా ప్రారంభించినకేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి)** అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా (ఏ సి సి ఈ - x) కరీంనగర్ సెంటర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 'బిల్డ్ ఎక్స్‌పో' 6వ ఎడిషన్ ప్రదర్శన ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎక్స్‌పోను ప్రారంభించారు. అనంతరం ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన వివిధ నిర్మాణ రంగ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తో పాటు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్,కరీంనగర్ సెంటర్ బాధ్యులు, సభ్యులు,బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు...

## ప్రభుత్వ విప్పు బస్సు ప్రారంభించిన. మూడు రోజులకే రోడ్డు రూట్ మార్పు.



**కాల్వశ్రీరాంపూర్ ఆగస్టు 1 (ప్రజాజ్యోతి)** కాల్వశ్రీరాంపూర్ మండలానికి మారుమూల గ్రామమైన పెద్ద రాతు పల్లి గ్రామానికి. బస్సు సౌకర్యం కల్పించాలని .సహా ఉద్దేశంతో గత నెలలో పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు. హుజురాబాద్ డిపో బస్సును ప్రారంభించారు. ఈ బస్సు హుజురాబాద్ నుండి గుంపుల, మీర్జంపేట్, కిష్టంపేట్ ,మొట్లపల్లి మీదుగా నడిపించాలి. బస్సు ప్రారంభంలో మూడు రోజుల పాటు ఇదే రూట్లో నడిపించారు. దీనితో పై గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నట్టుండి. ఈ బస్సును రూట్ మార్చి తారుపల్లి ,మల్యాల గ్రామాల మీదుగా బస్సులను నడిపించడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైతే మారో బస్సును నడిపించాలి కానీ ఉన్న బస్సును రూట్ మార్చడం సరైనది కాదని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూట్ మార్చడం ఏమిటని పలు గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు .పాత పద్ధతిన.బస్సును నడిపించాలని ఆయా గ్రామాల ప్రజలు. ప్రజాప్రతినిధులు. కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నూతన కమిటీలు ఎన్నిక

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎలగందుల బిక్షపతి మాదిగ**



**కోనరావుపేట, ఆగస్టు.1(ప్రజాజ్యోతి)** మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని, ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తూ మహనీయుల స్ఫూర్తితో స్వతంత్ర శక్తిగా పీడిత వర్గాల భవిష్యత్తు కోసం ఉద్యమిస్తుందని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి యెలగందుల బిక్షపతి మాదిగ అన్నారు. కోనరావుపేట మండలంలోని ఎగ్లాస్పూర్ , శివంగలపల్లి ,కొండాపూర్, వెంకట్రావుపేట, గ్రామాలలో నూతన కమిటీలు నిర్మించుకున్నామని తెలిపారు.

# శ్రీ సంతోషిమాత ఆలయ హుండీ ఆదాయం రూ.63,450



**జమ్మికుంట, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చందరాజు, కోశాధికారి అయిత యుగేందర్ ఆదేశాల మేరకు స్థానిక భక్తులు, పురోహితుల సమక్షంలో హుండీని తెరిచి లెక్కించారు. హుండీ లెక్కింపు అనంతరం కమిటీ సభ్యుడు అయిత మోహన్ మాట్లాడుతూ, 2025 జనవరి 11 నుంచి 2026 ఆగస్టు 1 వరకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా మొత్తం రూ. 63,450 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు రేవూరి వసంత్ శర్మ, రేవూరి రతన్ శర్మ, రేవూరి సాగర్ శర్మ, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మల్లన్న, అయిత మల్లికార్జున్, కొక్కుల రమేష్, యాద శ్రీధర్, భూపతి సంతోష్‌తో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఊపరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం

**తిమ్మాపూర్,ఆగస్టు 1( ప్రజాజ్యోతి ):-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనిలో గల శ్రీ చైతన్య కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో ఆగస్టు ఒకటిన ప్రపంచ ఊపరిచితుల క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని ఫార్మసీ విద్యార్థులు ప్రజల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ప్రజా అవగాహన స్టాల్ ను ఏర్పాటు చేసి ఊపిరితిత్తుల క్యాన్సర్ లకు సంబంధించిన ప్రథమ కారణాలు ప్రారంభ లక్షణాలు నివారణ మార్గాలు పొగాకు వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు అలాగే ముందస్తు నిర్ధారణ యొక్క ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం పొగాకు అలాగే ధూమపానానికి దూరంగా ఉండటం ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల



చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రధానోపాధ్యాయుడు డా రామ నరసింహ రెడ్డి, డా జి .చంద్రమౌళి, డా ఎం రవీందర్ రెడ్డి. అలాగే డా పి. ఉష, డా. జి లావణ్య, విద్యార్థులు రశ్మిత, వెంకట్ సాయి, లోకేష్,ముస్కాన్, తదితరులు పాల్గొన్నారు.

# బుడగ జంగాల కాలనీలో ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు



**ముస్తాబాద్, జూలై 1 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం, బదనకల్ గ్రామంలోని బుడగ జంగాల కాలనీలో శనివారం గ్రామాధికారులు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవన ప్రమాణాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వీబీజీ రామ్‌జీ పథకం కింద అందుబాటులో ఉన్న వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. బోర్ రీఛార్జ్ వ్యవస్థలు, ఇంకుడు గుంతలు, వ్యవసాయ క్షేత్రాలకు ఫార్మ్ పాండ్‌లు, మ్యాజిక్ డ్రైనేజీలు, మొక్కల పెంపకం, ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం, కమ్యూనిటీ ఇంకుడు గుంతల ఏర్పాటు వంటి సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని, అర్హులైన లబ్ధిదారులు వీటిని వినియోగించుకోవాలని కోరారు. అలాగే ప్రతి కుటుంబం తమ ఇంటికి సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని, ఇంటి హక్కు పత్రాలను పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి విద్యుత్ మీటర్ ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామంలో ఇంటి పన్ను, నీటి పన్ను వంటి స్థానిక పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలని, దోమలు, వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బదనకల్ గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య, 8వ వార్డు సభ్యుడు వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామాధికారులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో సత్తా చాటిన తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు

**కొత్తపల్లి,ఆగస్టు 1 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కొత్తపల్లికి చెందిన తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో పతకాలు సాధించారు. అండర్--18 జావెలిన్ త్రోలో సి. హెచ్. భీమేష్ 41. 25 మీటర్ల రికార్డు త్రోతో ప్రథమ స్థానం సాధించగా, 100 మీటర్ల పరుగులో జి. రేవంత్ మొదటి స్థానం దక్కించుకున్నాడు. 200 మీటర్ల పరుగులో సి. హెచ్. అభిషేక్, 1000 మీటర్ల పరుగులో బి. సిద్ధు తృతీయ స్థానాల్లో నిలిచారు. షాట్‌పుట్ విభాగంలో బి. నాగరాజు ప్రథమ, జె. సాయి కృష్ణ ద్వితీయ స్థానాలు సాధించారు. డిస్కస్ త్రోలో బి. నాగరాజు ద్వితీయ, జె. సాయి కృష్ణ తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరూ ఆగస్టు 7న హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కరీంనగర్ జిల్లా తరఫున ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ సి. హెచ్. సతీష్‌రావు విద్యార్థులు, వారికి శిక్షణ అందించిన పీఈటీలు, అధ్యాపకులను అభినందించారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో రాష్ట్ర




స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి తేజస్ కళాశాలకు మరిన్ని విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# కరీంనగర్ లో గల్లీగల్లీని అభివృద్ధి చేస్తా

## -మరిన్ని నిధులు తీసుకొస్తా..
## - కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
## -మేయర్, డిప్యూటీ మేయర్ లతో అభివృద్ధి పనులకు శ్రీకారం



కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 1( ప్రజాజ్యోతి ) కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని గల్లీగల్లీని అభివృద్ధి చేస్తానని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, పరామర్శలతో బిజీబిజీగా గడిపారు. ఉదయం 9 గంటలకు తన నివాసం వద్దకు వచ్చిన సందర్శకులను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్న బండి సంజయ్ ఆ తరువాత 10.30 గంటలకు స్థానిక కార్పొరేటర్లు, బీజేపీ నాయకులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత 48వ డివిజన్ లోని విద్యానగర్ కురుమవాడలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తోపాటు స్థానిక కార్పొరేటర్ కర్ర పద్మ అనిల్ తో కలిసి కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ నిధుల్లో రూ. 80 లక్షలు యూఐడీఎఫ్ నిధులు కాగా, మిగిలిన రూ. 20 లక్షలు మున్సిపల్ సాధారణ ఫండ్ కు సంబంధించినవి. అనంతరం 19వ డివిజన్ లోని రేకుర్తి ముదిరాజ్ కాలనీకి వెళ్లిన కేంద్ర మంత్రి రూ. 40 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అట్లాగే లక్ష్మీనరసింహ కాలనీలో రూ. 57 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. అక్కడి నుండి మొగ్దుంపూర్ వెళ్లిన కేంద్ర మంత్రి రూ. 10 లక్షల జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మహిళాశక్తి ధరణి గ్రామైఖ్య సంఘ భవనాన్ని స్థానిక సర్పంచ్ శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. అట్లాగే రూ. 15 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్ ను ప్రారంభించారు. అంతకుముందు చింతకుంట వెళ్లిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అంబేద్కర్ భవన్ సమీపంలో నిర్వహించిన "వన మహోత్సవం-2026"లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కు అధికారులతోపాటు మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వారితో కలిసి స్వయంగా మొక్కలను నాటారు. మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్, అధికారులు సైతం మొక్కలు నాటారు.

**దుష్ప్రచారం చేస్తే లీగల్ నోటీసులు ఇవ్వండి:- మేయర్, డిప్యూటీ మేయర్‌కు బండి సంజయ్ సూచన**

యూఐడీఎఫ్ (ఖ×ణఖీ) నిధుల టెండర్ల వ్యవహారంలో తమకు ఎలాంటి సంబంధం లేదని, అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. తమపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ దుష్ప్రచారం చేసే వారిపై లీగల్ నోటీసులు జారీ చేసి, క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్‌కు సూచించారు. శనివారం కరీంనగర్ పర్యటనలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న బండి సంజయ్, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో యూఐడీఎఫ్ నిధులు, టెండర్ల వ్యవహారంపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్, డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలనే బీజేపీ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన బండి సంజయ్, "యూఐడీఎఫ్ టెండర్ల వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది. ఇందులో తమకు ఎలాంటి పాత్ర లేదని, అయినప్పటికీ బట్టకాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని" అన్నారు. గత పాలనలో అవినీతి, అక్రమాలతో మున్సిపల్ కార్పొరేషన్‌ను భ్రష్టుపట్టించిన వారే ఇప్పుడు తమపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

ప్రజలు అవినీతికి విసిగిపోయి బీజేపీకి అధికారాన్ని అప్పగించారని, పారదర్శక పాలన అందిస్తున్నందుకే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన అవసరం లేదని, అయితే నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయాలనుకునే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేయర్, డిప్యూటీ మేయర్‌కు సూచించారు. క్షమాపణ చెప్పకపోతే కోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేశారు.

# వెంకట్రావుపల్లి గ్రామంలో వీబీజీ రాంజీ పథకం పనులకు శ్రీకారం



**ముస్తాబాద్, ఆగస్టు 1 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో శనివారం రోజు గ్రామ సర్పంచ్ దశరథరావు ఆధ్వర్యంలో వీబీజీ రాంజీ పథకం కింద చేపట్టనున్న ఫార్మ్ పాండ్‌లు, బోరువెల్ రీచార్జ్ గుంతల పనులకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నీరటి ముత్తయ్య, పెంజర్ల వెంకటరెడ్డి, పెంజర్ల పద్మారెడ్డిలకు ముగ్గు వేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దశరథరావు మాట్లాడుతూ, ఫార్మ్ పాండ్‌లు మరియు బోరువెల్ రీచార్జ్ గుంతల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాల మట్టాన్ని పెంచవచ్చని తెలిపారు. దీంతో బోరుబావుల్లో నీటి లభ్యత మెరుగుపడి, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించేందుకు ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతులు, గ్రామ ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న వీబీజీ రాంజీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, వార్డు సభ్యుడు పెంజర్ల రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో నీటి సంరక్షణకు, భూగర్భ జలాల పెంపునకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నిబంధనలు ఉద్యోగులకేనా...?

# అధికారులకు వర్తించవా...?

**– ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో చర్చనీయాంశమైన ఘటన**

రామగిరి, ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి) : గని పని ప్రదేశాల్లో భద్రత, రహస్య సమాచారం పరిరక్షణ, సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మొబైల్ ఫోన్ల వినియోగం, వీడియో చిత్రీకరణ, ఫొటోలు తీయడాన్ని పూర్తిగా నిషేధిస్తూ సింగరేణి యాజమాన్యం ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. శనివారం సెంటినరీ కాలనీలోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగరేణి ఉద్యోగులు తప్పనిసరిగా పాటించాల్సిన మొబైల్ నిషేధ నిబంధనలను పర్సనల్ డీజీఎం సుదర్శన్ చదివి వినిపిస్తున్న సమయంలో సమావేశంలో పాల్గొన్న ఉన్నతాధికారులు తమ మొబైల్ ఫోన్లలో నిమగ్నమై కనిపించడం అక్కడున్న వారి దృష్టిని ఆకర్షించింది. దీంతో సమావేశం ముగిసిన అనంతరం ఇదే అంశం ప్రధాన చర్చగా మారింది. "మొబైల్ ఫోన్ల వినియోగంపై సింగరేణి యాజమాన్యం జారీ చేసిన సర్క్యులర్ లోని ఆదేశాలను ప్రకటిస్తున్న సమయంలోనే సమావేశంలో పాల్గొన్న అధికారులు ఫోన్లను ఉపయోగించడం సరైన సందేశాన్ని ఇస్తుందా?" అనే ప్రశ్న పలువురి నుంచి వ్యక్తమైంది. ఉద్యోగులకు ఒక నిబంధన, అధికారులకు మరో నిబంధన అన్న భావన కలిగే పరిస్థితి తలెత్తకూడదనీ పలువురు అభిప్రాయపడ్డారు. ఏ సంస్థలోనైనా నిబంధనలను సమర్థవంతంగా అమలు చేయాలంటే ముందుగా నాయకత్వమే వాటిని ఆచరించి చూపాల్సిన అవసరం ఉంటుంది. ఉన్నతాధికారులు స్వయంగా నిబంధనలను పాటిస్తేనే ఉద్యోగుల్లో వాటి పట్ల గౌరవం, బాధ్యత, క్రమశిక్షణ పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. సింగరేణి యాజమాన్యం జారీ చేసిన సర్క్యులర్ ఉద్దేశ్యం గని భద్రత, రహస్య సమాచార పరిరక్షణ, అనధికార వీడియోలు, ఫొటోల వ్యాప్తిని అరికట్టడమే అయినప్పటికీ, ఆ నిబంధనల అమలులో సమానత్వం కూడా అంతే ముఖ్యమని పలువురు పేర్కొన్నారు. నిబంధనలు ఉద్యోగులు, అధికారులు అనే తేడా లేకుండా అందరికీ ఒకే విధంగా వర్తించినప్పుడే వాటి పట్ల విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలో "నిబంధనలు కేవలం ఉద్యోగులకేనా...? లేక అధికారులకు కూడా సమానంగా వర్తిస్తాయా...?" అనే ప్రశ్న సింగరేణి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సంస్థలో క్రమశిక్షణను బలోపేతం చేయాలంటే ముందుగా అధికారులే ఆదర్శంగా నిలవాలని, లేదంటే ఆదేశాలు కాగితాలకే పరిమితమవుతాయనే వ్యాఖ్యలు సమావేశానికి హాజరైన పలువురి నుంచి వ్యక్తమయ్యాయి.

## సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలకు అంచనాలు సిద్ధం చేయాలి:

### ఆరో వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్



**సుల్తానాబాద్, ఆగస్టు 1:( ప్రజా జ్యోతి)** ఆరవ వార్డులో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని వార్డు కౌన్సిలర్ బాకం సాయికిరణ్ యాదవ్ మున్సిపల్ ఏఈ రాజ్‌కుమార్ను కోరారు. శనివారం వార్డులో పర్యటించిన ఆయన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, కమిషనర్‌తో మాట్లాడి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరారు. అలాగే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను పరిశీలించి పనులు చేపట్టాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలతో నీరు నిలిచిన ప్రాంతాల్లో జేసీబీ ద్వారా వరద నీటిని మళ్లించే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సహకారంతో వార్డులో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాతరి దేవేందర్, ఆరేపల్లి హేమన్‌రాజు, ఆరేపల్లి కిరణ్, మామిడిపల్లి శ్రీకాంత్, కొంద్ర వినయ్, కొంద్ర ప్రణయ్, ఆరేపల్లి చోటు, ఆరేపల్లి రాజయ్య, న్యాతరి దుర్గయ్య, న్యాతరి మహేందర్, ధర్మయ్య, సైదులు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'వన మహోత్సవం 2026'



**కరీంనగర్ కార్పొరేషన్, ఆగస్టు 1(ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 'వన మహోత్సవం 2026' కార్యక్రమాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడం , పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్,బీజేపీ కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, అధికారులు మరియు తదితరులు ఈ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ విమర్శలు

### – కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్ టౌన్,ఆగస్టు1(ప్రజాజ్యోతి)** వర్షాభావ పరిస్థితులను ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని బీఆర్ఎస్ ప్రయత్నించిందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం స్థానిక ముఖరంపూర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టుల ద్వారానే నీటి సమస్యకు పరిష్కారం లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రజల దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావు మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోసే అంశాన్ని ప్రస్తావించారని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ రాష్ట్రంలో మంచి వర్షాలు కురుస్తుండటం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ ఆనాడూ, ఈనాడూ ప్రజలకు ఉపయోగపడలేదని ఆరోపించారు. మానేరు డ్యాంలో నీళ్లు లేవంటూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫుట్‌బాల్, క్రికెట్ ఆడి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని నరేందర్ రెడ్డి విమర్శించారు. ప్రతి ఏడాది జూన్, జూలై నెలల్లో డ్యాంలో సుమారు 7 టీఎంసీల నీరు ఉంటుందని అధికారిక లెక్కలు చూపించాయని తెలిపారు. త్వరలో మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరు డ్యాంలోకి నీటిని విడుదల చేస్తామని, అప్పుడైనా నిండిన డ్యాంలో ఈత కొట్టేందుకు సిద్ధంగా ఉండాలని గంగుల కమలాకర్‌కు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన స్మార్ట్ సిటీ పనులు అశాస్త్రీయంగా, అవినీతిమయంగా జరిగాయని కాంగ్రెస్ పార్టీ అప్పట్లోనే ఆరోపించిందని, ప్రస్తుతం మాజీ మేయర్లే ఆ విషయాన్ని ధృవీకరిస్తున్నారని అన్నారు. ఇందిరా చౌక్ సుందరీకరణకు రూ. 1.80 కోట్లు ఖర్చు చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం జ్యోతిబా ఫూలే చౌక్ సుందరీకరణను రూ. 18 లక్షలతో పూర్తి చేసిందని చెప్పారు. భగత్‌నగర్‌లో జరిగిన దొంగతనం ఘటనను కూడా ప్రభుత్వంపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అయితే పోలీసులు మూడు రోజుల్లోనే నిందితులను అరెస్టు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన సమర్థవంతంగా కొనసాగుతోందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై సంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, గుడిపాటి రమణారెడ్డి, తోట అంజయ్య, బషీర్, భారీ, మాసుం ఖాన్, ఇమ్రాన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్య, వైద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి




### – సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు 1 (ప్రజాజ్యోతి )** ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. అలాగే ప్రైవేటు ఆసుపత్రుల్లో అవసరం లేని పరీక్షల పేరుతో రోగుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేస్తే పేద, బడుగు, బలహీన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. స్వీపర్లు, అటెండర్లు లేక విద్యార్థులే పాఠశాలలను శుభ్రం చేయడం, గంటలు కొట్టడం వంటి పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులను తొలగించి కొత్త భవనాలు నిర్మించాలని, ప్రహరీ గోడలు, తాగునీటి సౌకర్యం, భద్రతా చర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు. భారీ వృక్షాల వల్ల ప్రమాదం పొంచి ఉందని, వర్షాల సమయంలో పాఠశాల ఆవరణలు నీటమునిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత ఉందని, కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ మాత్రలు కూడా అందుబాటులో లేవని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. ఖాళీ పోస్టులను భర్తీ చేసి రోగులకు అవసరమైన మందులు, పరీక్షలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ ప్రకారం 14 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సరఫరా చేయాలని, ఇళ్ల స్థలాలు, గృహాలను పంపిణీ చేయాలని, గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. విద్య, వైద్య రంగాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలయ్యే వరకు సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని వాసుదేవ రెడ్డి హెచ్చరించారు. ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, జి. బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, జి. రాజేశం, కే. నాగరాణి, తిప్పారపు సురేష్, గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 11వ డివిజన్ అభివృద్ధిపై రాజకీయాలు మానాలి:

## – కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న



కరీంనగర్ కార్పొరేషన్ ,ఆగస్టు 1( ప్రజాజ్యోతి ) 11వ డివిజన్ అభివృద్ధిపై డిప్యూటీ మేయర్ సునీల్ రావు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ ప్రచారమేనని 11వ డివిజన్ కాంగ్రెస్ కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న విమర్శించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆమె డిప్యూటీ మేయర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మేయర్‌గా పూర్తి అధికారాలు ఉన్న సమయంలో ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోని వ్యక్తి, ఇప్పుడు తానే అభివృద్ధి చేయిస్తున్నట్లు చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం అష్యూరెన్స్ కింద నిధులు మంజూరైనా పూర్తిస్థాయిలో విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఆ సమయంలో స్పందించని వారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల మంజూరుకు చర్యలు చేపట్టిన తర్వాత వినతిపత్రాలు అందిస్తూ ఫొటోలు దిగడం రాజకీయ ప్రచారమేనని విమర్శించారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు చొరవతో 11వ డివిజన్‌లో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధుల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, డివిజన్‌లోని ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. ఇతరుల కృషిని తమ ఖాతాలో వేసుకోవడం రాజకీయ నీతికాదని పేర్కొన్న నర్మదా నర్సన్న, ప్రజలు ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు ప్రచారం చేస్తున్నారో గమనిస్తున్నారని అన్నారు. డిప్యూటీ మేయర్ ముందుగా తన డివిజన్ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఇతర వార్డుల అభివృద్ధిపై రాజకీయాలు చేయవద్దని సూచించారు. 11వ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం తమ బాధ్యత అని, కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో అవసరమైన నిధులు తీసుకొచ్చి అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వడం కాదని, అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా సుమారు రూ. 1 కోటి వ్యయంతో కట్టరాంపూర్--గిద్ద పెరుమాండ్ల దేవాలయం--కోతిరాంపూర్ వంకు మంచినీటి పైపులైన్ పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే కట్టరాంపూర్ నుంచి లేక్ పోలీస్ స్టేషన్ వరకు మరో మంచినీటి పైపులైన్ పనులకు రూ. 1 కోటి నిధులు మంజూరయ్యాయని, త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. డివిజన్‌లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కూడా సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ పదవి చట్టపరంగా కార్పొరేటర్ హోదాతో సమానమేనని, అదనపు అధికారాలు లేవని పేర్కొంటూ, ఇతర వార్డుల్లో తిరుగుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. మరోసారి ఇలాంటి రాజకీయ ప్రచారంతో 11వ డివిజన్‌లోకి వస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతారని కార్పొరేటర్ ఆకుల నర్మదా నర్సన్న హెచ్చరించారు.

# గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల పోలీసుల అవగాహన



ఎలిగేడు, ఆగస్టు 1( ప్రజాజ్యోతి ) ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సుల్తానాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. రంజిత్ రావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఎలిగేడు ఎస్ఐ, ఎస్‌హెచ్‌వో ఎల్. మధుకర్, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ పి. రంజిత్ రావు మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయం, వినియోగం చట్టరీత్యా తీవ్రమైన నేరమని తెలిపారు. గ్రామంలో మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం అందిస్తే గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఎస్ఐ ఎల్. మధుకర్ సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఓటీపీ స్కామ్‌లు, లోన్ యాప్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు, నకిలీ ఉద్యోగాలు, పెట్టుబడి ఆఫర్ల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, పిన్ నంబర్లు, బ్యాంకు వివరాలు ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, త్రిపుల్ రైడింగ్ చేయడం నేరమని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, గ్రామంలోని ప్రధాన కూడళ్లు, దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం, అప్రమత్తతతోనే గంజాయి రహిత, నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. పోలీసులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలి” అని అధికారులు పేర్కొన్నారు.

# రామగిరి ఇండస్ట్రియల్ పార్క్‌పై మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫోకస్..

## – ఆగస్టు 3న కీలక పర్యటన

## పారిశ్రామికవేత్తలతో కలిసి స్థల పరిశీలన

## పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై కీలక చర్చలు

రామగిరి, ఆగస్ట్ 01 (ప్రజాజ్యోతి): రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మేడిపల్లి – రామగిరిఖిల్లా ప్రాంతంలో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్‌కు కొత్త ఊపు తీసుకురావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిర్ణయించారు. ఈ నెల 3వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు పలువురు ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, పరిశ్రమల ప్రతినిధులతో కలిసి ఇండస్ట్రియల్ పార్క్ ప్రాంతాన్ని సందర్శించి పెట్టుబడి అవకాశాలను పరిశీలించనున్నా రు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఆధ్వర్యంలో సుమారు 250 ఎకరాల ప్రభుత్వ, పట్టా భూమిని పారిశ్రామిక అవసరాల కోసం సిద్ధం చేసిన నేపథ్యంలో, ఈ ప్రాంతంలో వివిధ తయారీ, అనుబంధ పరిశ్రమల ఏర్పాటుపై మంత్రి శ్రీధర్ బాబు పరిశ్రమల ప్రతినిధులతో చర్చించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ పర్యటన ద్వారా పెట్టుబడులను ఆకర్షించి రామగిరి ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఆగస్టు 3న మంత్రి శ్రీధర్ బాబు పర్యటన విజయవంతం అయ్యేలా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ ప్రాంతాన్ని సందర్శించి రహదారులు, స్థల పరిస్థితులు, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో



పనిచేయాలని ఆదేశించారు. రామగిరి ఇండస్ట్రియల్ పార్క్‌లో పరిశ్రమలు నెలకొంటే స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు, పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ పర్యటనలో ఆర్డీఓ కాసబోయిన సురేష్, తహసీల్దార్ పర్నంది సుమన్, డీఎల్పీఓ మారుపట్ల కొమురయ్య, ఎంపీఓ మూల సమ్మిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్ కుమార్, చీఫ్ ఇంజనీర్ నరేందర్ రెడ్డి, జోనల్ మేనేజర్ మహేశ్వర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు సృజన్ కుమార్, రెహమాన్, ఆర్ఐ కె. మహేష్, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు, గ్రామ కార్యదర్శి గంగుల సంతోష్, జీపీఓ పేరుక వెంకటేశ్వర్లు, వార్డ్ సభ్యులు కండె పోశం, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మణితేజ, బోగే సతీష్, పబ్బ మొగిలి, బోగే ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు..

# మృతుల కుటుంబాలకు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శ.



కాల్వశ్రీరాంపూర్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి)
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన. ద్వారక. శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పరువులు పలువురు ఇటీవల మృతి చెందారు. మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపోగోని సారయ్య గౌడ్ శనివారం పరామర్శించి సంతాపం వెలబుచ్చారు. ఈయన వెంట మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సర్పంచులు బంగారు రమేష్ . జిన్న రామచంద్రారెడ్డి . మాజీ ఎంపిటిసి పొట్యాల మొండయ్య. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్. కాంగ్రెస్ పార్టీ నాయకు లు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా అంబాల రజనీకాంత్

### – రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు



జమ్మికుంట, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి): జమ్మికుంట మండల అగ్రికల్చర్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడిగా అంబాల రజనీకాంత్ వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. ఆయన నాయకత్వంలో సంఘం మరింత బలోపేతమై ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తుందనే నమ్మకాన్ని సభ్యులు వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షుడిగా దొడ్డి రాజు, కోశాధికారిగా రాజేష్, ప్రచార కార్యదర్శిగా నన్నబోయిన రాజును ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ, తనపై మరోసారి విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గంతో కలిసి అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. సభ్యుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులను పలువురు సభ్యులు, ప్రముఖులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ధర్మారం పాఠశాలలో ఘనంగా దొడ్డ రానా ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు.



కోరుట్ల రూరల్, ఆగస్టు 1,(ప్రజా జ్యోతి) ధర్మారం గ్రామానికి చెందిన దొడ్డ రానా ప్రతాప్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు శ్రీమద్భగవద్గీత పుస్తకాలనువారి తండ్రి లింగా రెడ్డివిద్యార్థులకు పంపిణీ చేశారు.. విద్యార్థులు మంచి విలువలు, క్రమశిక్షణ మరియు సంస్కారాలతో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి, ఉప సర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు బాలు , మహేష్, ఏ ఏం సి డైరెక్టర్ బాపురెడ్డి, లింగారెడ్డి, విజయ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో ఘనంగా భోనాల పండుగ సంబరాలు



కరీంనగర్ టౌన్, ఆగస్టు 1(ప్రజాజ్యోతి ) స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఆషాడ మాస భోనోత్సవాన్ని పారమిత పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు స్వయంగా బోనాలు ఎత్తుకుని పులివేషాలు, పోతురాజుల వేషాలు ధరించి డప్పు సప్పుల్ల కొలహాలంతో సందడి చేస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించిన వైనం అంబరాన్నంటింది. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం మంత్ర ముగ్దులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చెప్పిన అమ్మవారి భవిష్యవాణి స్వయంగా అమ్మవారు పారమిత పాఠశాలకు వచ్చి ఆశీర్వదించిన ఆశీర్వచనాలు వీనులవిందుగా అందరినీ ఆశ్చర్యచకితులను చేసింది. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు గారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల మాతృమూర్తులు స్వయంగా బోనాలు ఎత్తుకుని, అమ్మవారికి బోనాలు సమర్పించడం మరియు అమ్మవారి భవిష్యవాని విద్యార్థులు స్వయంగా వివరించే విధానం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు మన సంస్కృతిని నేర్చుకుని ముందుకు తీసుకువెళ్ళే విధానం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆషాడ మాసంలో పార్వతి అమ్మవారు గ్రామాలలో పోచమ్మ, గంగాలమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ మొదలగు నామాలతో 101 అవతారాల రూపంలో ప్రజలను వరదలనుండి, అంటువ్యాధులనుండి, కరువుకాటకాల నుండి ప్రజలను కాపాడుతూ ఉంటుందని, కావున ప్రజలు స్త్రీ దేవతలకు బోనాల రూపంలో పూజలు చేసి అమ్మ వారి ఆశీస్సులు పొందుతారు అంటూ స్త్రీ యొక్క గొప్ప తనాన్ని ఓర్పును, సహనంను, వివరించారు. అలాగే మనం కూడా స్త్రీలను గౌరవించి, స్త్రీల యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని సన్మార్గంలో నడవాలని విద్యార్థిని విద్యార్థులకు మార్గ నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు,మిత్రులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని మంత్ర ముగ్దులను చేశాయి. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు, యు.వి.ఎం. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవితప్రసాద్ సమన్వయకర్తలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రచార యాత్రను విజయవంతం చేయాలి:

### –జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్





కరీంనగర్ కలెక్టరేట్,ఆగస్టు 1(ప్రజాజ్యోతి ) కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 14 వరకు నిర్వహించే జిల్లా వ్యాప్త ప్రచార యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో న్యాలపట్ల రాజు అధ్యక్షతన జరిగిన సీపీఐ నగర కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఉపాధి, అభివృద్ధి, సుపరిపాలన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరగడంతో ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని, ద్రవ్యోల్బణం పెరుగుతున్నా ప్రజల ఆదాయాలు పెరగడం లేదని పేర్కొన్నారు. నిరుద్యోగం పెరుగుతుండటంతో యువత భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని అన్నారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, మహిళా రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని, ధరల పెరుగుదలను నియంత్రించాలని, ప్రతి నిరుద్యోగ యువకుడికి ఉద్యోగావకాశం కల్పించాలని, కార్మిక హక్కులను పరిరక్షించాలని, దళితులు, ఆదివాసీలపై దాడులను అరికట్టాలని, బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలను పునరుద్ధరించాలని సీపీఐ ప్రచార యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఆగస్టు 6 నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యే ప్రచార యాత్రలో పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ, కొట్టె అంజలి, కసిబోజుల సంతోష్ చారి, సాయవేణి రాయమల్లు, చెంచల మురళి, బాకం ఆంజనేయులు, నగునూరి రమేష్, చిందం మల్లయ్య, కాల్వ కొమురయ్య, టీ. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగును విస్తరించాలి..

### –రైతులను చైతన్యపరచడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలి.. – జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా





కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 1(ప్రజాజ్యోతి ) జిల్లాలో తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు సమన్వయంతో పనిచేసి ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులను ఒప్పించాలని సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, తక్కువ నీటితో అధిక లాభదాయకమైన పంటల సాగుపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి మండలంలో గత ఏడాది సాగైన పంటలు, ఈ ఏడాది సాగు ప్రతిపాదనలు, ఆరుతడి పంటల విస్తీర్ణంపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. కందులు, పెసలు, సన్‌ఫ్లవర్, కూరగాయలు, పూల సాగు, పప్పుధాన్యాలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచేలా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనకు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల వారీగా ఆరుతడి, ప్రత్యామ్నాయ, సేంద్రియ పంటల సాగుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, డీఆర్‌డీఓ, జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి – కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి



**మెట్‌పల్లి, ఆగస్టు 1, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కోనేరులో ప్రమాదవశాత్తు పడి ఇందిరానగర్‌కు చెందిన మున్సిపల్ కార్మికుడు కాంపెల్లి పోచయ్య (57) మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన సమాచారం అందుకున్న వెంటనే కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి, వారి సహాయంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి ఘటన వివరాలను తెలియజేసి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఆసుపత్రికి చేరుకున్న మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కమిషనర్, పలువురు వార్డు కౌన్సిలర్లు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బర్ల సూరి మాట్లాడుతూ, మృతుడు మున్సిపల్ కార్మికుడిగా ఎంతోకాలం సేవలందించారని గుర్తుచేశారు. ఆయన కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆవేదనలో ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన నష్టపరిహారం, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగావకాశం కల్పించి అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

## – 11 ఎకరాల తొటలొ 21 టన్నుల దిగుబడితో రైతు విజయగాథ




**బుగ్గారం ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని ఉద్యాన శాఖ అధికారులు సూచించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ గంగ మల్లయ్య, స్థానిక రైతులతో కలిసి డివిజనల్ ఉద్యాన అధికారి అర్చన, ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ, ఏఈఓ అజయ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గారం మండలం సిరివంచకోట గ్రామానికి చెందిన రైతు కొమ్మినేని తిరుపతి సాగు చేస్తున్న 11 ఎకరాల ఆయిల్‌పామ్ తోటను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, ఆధునిక సాగు విధానాలు, కూరగాయలు, పండ్లు, పూల సాగు, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు సమగ్రంగా వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా వివిధ ఉద్యాన పంటలకు అందిస్తున్న ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతు కొమ్మినేని తిరుపతి మాట్లాడుతూ, తన 11 ఎకరాల ఆయిల్‌పామ్ తోటలో ఇప్పటివరకు ఎనిమిది కోతలు పూర్తయ్యాయని, మొత్తం 21 టన్నుల దిగుబడి లభించిందని తెలిపారు. టన్నుకు రూ. 23,800 చొప్పున ఆయిల్‌పామ్ కంపెనీ చెల్లింపులు చేయడంతో మంచి ఆదాయం పొందుతున్నట్లు వివరించారు. రైతులు ధైర్యంగా ఆయిల్‌పామ్ సాగు చేపడితే స్థిరమైన ఆదాయం పొందే అవకాశముందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు నారాయణ, పెంచాల సత్తయ్య మాట్లాడుతూ తాము కూడా ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఉద్యాన శాఖ సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులు అడుగులు వేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

# జగిత్యాల కేడీసీసీ బ్యాంకు నూతన అధికారులకు ఘన స్వాగతం




**జగిత్యాల రూరల్, జులై1,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు జగిత్యాల బ్రాంచి నూతన బ్రాంచి మేనేజర్ మార్కండేయ మరియు డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ వేణుగోపాల్ రావులకు జగిత్యాల సహకార సంఘం చైర్మన్ (పీఐసీ) శ్రీ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగిత్యాల కేడీసీసీ బ్యాంక్ బ్రాంచి పరిధిలోని జగిత్యాల, కల్లెడ, సారంగాపూర్ సహకార సంఘాల అభివృద్ధికి, రైతులకు మరియు ఖాతాదారులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడానికి నూతన అధికారులు విశేష కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల కార్యదర్శులు గాజెంగి వేణు, జజాలా శేఖర్, లైశెట్టి శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన మున్సిపల్ కార్మికుడి ఆర్థిక సాయం



**మెట్‌పల్లి, ఆగస్టు 1, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లి మున్సిపాలిటీలో కార్మికునిగా పనిచేస్తున్న కాంపెల్లి పోచయ్య (57) శనివారం ప్రమాదవశాత్తు కోనేరులో పడి మృతి చెందాడు. ఈ విషాద ఘటనతో ఆయన కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. మరణించిన పోచయ్య కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి స్పందించి, ఆయన భార్య లక్ష్మికి వ్యక్తిగతంగా రూ. 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే మున్సిపల్ కార్మిక సంఘం మరియు తోటి కార్మికులు కలిసి మరో రూ. 10,000 ఆర్థిక సహాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ జవాన్లు ముజీబ్, నరేష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఉస్మాన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, అనిల్, యు. శ్రీను, సంజీవ్, రమేష్ తదితరులు పాల్గొని పోచయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎదురెదురుగా ఢీకొన్న కార్లు.. ఇద్దరికీ తీవ్ర గాయాలు




**మేడిపల్లి, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో శనివారం రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం, కోరుట్ల నుంచి జగిత్యాలకు టీఎస్16ఈజీ 9726 కే10 కారులో అరుణ్, నందకిషోర్ వెళ్తుండగా, జగిత్యాలకు చెందిన దంత వైద్యుడు ప్రణయ్ టీజీ08ఎం3220 టాటా పంచ్ ఎలక్ట్రిక్ కారులో జగిత్యాల నుంచి మెట్‌పల్లి వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో కోరుట్లలో ఏటీఎంలో నగదు లోడ్ చేసి తిరిగి జగిత్యాలకు వెళ్తున్న అరుణ్, నందకిషోర్ ప్రయాణిస్తున్న కారు ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. ప్రమాదంలో రెండు కార్లు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చినా, సుమారు 50 నిమిషాల పాటు అంబులెన్స్ రాకపోవడంతో తీవ్రంగా గాయపడిన అరుణ్, నందకిషోర్‌ను స్థానికులు ఆటోలో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.